TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 11 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . సోమవారం 24 నవంబర్ 2025 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



# శ్రీ సత్యసాయిబాబా సేవలను విస్తృతం చేయాలి

## - తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి




**నిజాయితి, పుట్టపర్తి :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టపర్తిలో జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాబా సేవలను కొనియాడారు మరియు తెలంగాణలో కూడా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

### కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన ముఖ్యాంశాలు:

**ప్రభుత్వాలు చేయలేని సేవలు:**
కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయి ట్రస్ట్ ప్రజలకు సేవ ద్వారా అందించిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**ప్రజా సంక్షేమం:**
పేదలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించడంలో సత్యసాయి బాబా చేసిన కృషి అనిర్వచనీయమని కొనియాడారు.

**పాలమూరు దాహార్తి:**
పాలమూరు (మహబూబ్‌నగర్) వంటి కరువు జిల్లాల్లో తాగునీటి సమస్యను సత్యసాయి ట్రస్ట్ పరిష్కరించిందని గుర్తు చేశారు.

**ప్రేమ సందేశం:**
బాబా మనుషులలోనే దేవుడిని చూశారని, ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చునే ఆయన సందేశం యుగయుగాల పాటు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.

**అధికారిక వేడుకలు:**
తెలంగాణలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు.

**ట్రస్ట్‌కు మద్దతు:**
తెలంగాణ రాష్ట్రంలో సత్యసాయి సేవలను విస్తృతం చేయడానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ సహకరిస్తుందని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

## రెండవ సారి నాపై నమ్మకంఉంచినందుకు అధిష్టాన నాయకులకు ధన్యవాదాలు - అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ



**నిజాయితి, అచ్చంపేట :**
నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు జిల్లా అధ్యక్షులుగా రెన్యువల్ చేసినందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కార్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారలకు ప్రత్యేకమైన అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.


2వ పేజీలో

## రెండు తెలుగు రాష్ట్రాలకు అలర్ట్

**నిజాయితి, హైదరాబాద్ :**
బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది.దక్షిణ అండమాన్ పరిసర ప్రాంతాల్లో ఈ అల్పపీడనం కేంద్రీకృతమైంది.పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఈ అల్పపీడనం బలపడుతంది.సోమవారం నాటికి అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. మరింత బలపడి తుఫాన్‌గా మారనున్న

## సమానత్వం కోసం పాలసీలు తీసుకొస్తాం: టీవీకే అధినేత విజయ్..?



**డీఎంకే పార్టీపై టీవీకే అధినేత, సినీనటుడు విజయ్ సంచలన ఆరోపణలు చేశారు. డీఎంకే పార్టీది దోపిడీ భావజాలమని మండిపడ్డారు. డీఎంకే పార్టీ వారసత్వ రాజకీయాలకు నిలయమని ధ్వజమెత్తారు. టీవీకే పార్టీ పాలసీలను సమానత్వం కోసం తీసుకువస్తున్నామని సినీనటుడు విజయ్ వివరించారు.**

**నిజాయితి, కాంచీపురం :**
2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా తమిళనాడు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు దళపతి విజయ్. తమిళవెట్రికళగం(టీవీకే) పార్టీని సైతం స్థాపించి ప్రజల్లోకి వెళ్తున్న సంగతి తెలిసిందే. మానాడు పేరుతో ప్రతీ శనవారం భారీ బహిరంగ సభలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే 3 నెలల క్రితం కరూర్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 41 మందికిపైగా చనిపోవవడంతో అప్పటి నుంచి మౌనం వహించారు. బాధిత కుటుంబాలను కలిసి పరిహారం అందజేసిన విజయ్ తాజాగా మళ్లీ దూకుడు పెంచారు.3 నెలల విరామం అనంతరం ఆదివారం కాంచీపురం జిల్లాలోని మూడు తాలూకాలకు చెందిన ఎంపిక చేసిన పార్టీ క్యాడర్‌తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత దాదాపు మూడు నెలల తర్వాత ప్రచార కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడంతో ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
మూడు నెలల విరామం తర్వాత ప్రజల్లోకి నటుడు విజయ్
తమిళనాడులో తన రాజకీయ ప్రచారాన్ని పునఃప్రారంభించారు ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్. కాంచీపురం జిల్లాలోని మూడు తాలూకాలకు చెందిన పార్టీ నేతలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. దాదాపు మూడు నెలల పాటు నిలిచిపోయిన తర్వాత ప్రచార కార్యక్రమాలను తిరిగి

2వ పేజీలో

# పాలమూరు ముఠా భారీ మోసం..



## ఆన్‌లైన్ లోన్ల పేరుతో రూ.3 కోట్లు వసూలు

- ఆన్‌లైన్ లోన్ల పేరుతో భారీ మోసానికి పాల్పడిన ఏడుగురి అరెస్ట్
- కూలి పనులకు కోల్‌కతా వెళ్లి సైబర్ నేరాల్లో శిక్షణ
- ఏడాదిలో వెయ్యి మంది నుంచి రూ.3 కోట్లు కొల్లగొట్టిన ముఠా
- ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అమాయకులకు వల
- బాధితుడి ఫిర్యాదుతో ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు

**నిజాయితి, మహబూబ్‌నగర్ :**
ఉపాధి కోసం కూలి పనులకు వెళ్లిన కొందరు యువకులు, సైబర్ నేరాల్లో ఆరితేరి తిరిగివచ్చి భారీ మోసాలకు పాల్పడిన ఘటన మహబూబ్‌నగర్‌లో వెలుగుచూసింది. ఆన్‌లైన్ లోన్ల పేరుతో ఏడాది కాలంలో సుమారు వెయ్యి మందిని మోసం చేసి, వారి నుంచి రూ.3 కోట్లకు పైగా కొల్లగొట్టిన ఏడుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ జానకి శనివారం మీడియాకు వెల్లడించారు.

మహబూబ్‌నగర్ రూరల్ మండలం తువ్వగడ్డ తండాకు చెందిన ఏడుగురు యువకులు 2023లో ఉపాధి కోసం కోల్‌కతా వెళ్లారు. అక్కడ వారికి ఒక సైబర్ క్రైమ్ ముఠాతో పరిచయం ఏర్పడింది. వారి వద్ద ఆన్‌లైన్ మోసాలపై శిక్షణ తీసుకుని, కొంతకాలం కమీషన్ పద్ధతిపై పనిచేశారు. వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో, స్వయంగా పెద్ద మొత్తంలో

TGTEL/25/A3750
నిజమే నిజాయితి
https://nijamenijayithi.com
తెలుగు దిన పత్రిక
సోమవారం, 24 నవంబర్ 2025

# నల్లమల గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తాం: గువ్వల బాలరాజు



## అమ్రాబాద్ మండలం, వటువర్ల పల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు భారీగా బీజేపీలోకి

**నిజాయితి, అమ్రాబాద్ :**
వటువర్ల పల్లి (అమ్రాబాద్): అమ్రాబాద్ మండలం, వటువర్ల పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు కర్నాటి శ్రీనివాసులు తో పాటు పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నేడు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) లో చేరారు.
వారికి అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు గారు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.
లి గువ్వల బాలరాజు గారూ మాట్లాడుతూ
నల్లమల అచ్చంపేట గడ్డ మీద కాషాయ జెండా ఎగురవేస్తామని గువ్వల బాలరాజు గారు ధీమా వ్యక్తం చేశారు.
జూబ్లీహిల్స్ గెలిచిన మురిపంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు.
బీహార్‌లో కాంగ్రెస్ కేవలం 6 సీట్లలో గెలిచి జాతీయ పార్టీ ఉనికిని కోల్పోయిందని గుర్తుచేశారు.
రానున్న రోజుల్లో బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో కూడా బీహార్ మాదిరిగా అధికారం లోకి వస్తుంది అని స్పష్టం చేశారు.
?ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మంగ్య నాయక్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజ్ గారు, మండల ఎన్నికల ఇంచార్జ్ జానకి గారు, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మహేష్ యాదవ్,మహేందర్ గారు, శంకర్ మాదిగ గారు గోలి రాజ్, అనిల్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు - ఎమ్మెల్యే



**నిజాయతి, ఉప్పునుంతల :**
ఉప్పునుంతల మండల కేంద్రంలోని మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా,
ముఖ్య అతిథిగా
టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ గారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.
ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు.మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.

ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు.స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, నియోజకవర్గంలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు..
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి,మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ జిల్లెల్ల జగత్ రెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థాన చైర్మన్ వేముల నరసింహారావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెడమోని భాస్కర్,%ాజ% సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు ,బీసీ సెల్ అధ్యక్షులు మడ్డి తిరుపతయ్య, యువజన కాంగ్రెస్ మండల ఇన్చార్జి అంతటి శేఖర్ గౌడ్,గోవర్ధన్ రెడ్డి , మహిళలు, అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేదార్ నాథ్ కేఫ్ ను ప్రారంభించిన శాసనసభ్యులు డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



- నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా ఆదివారం నాడు కొత్తగా ప్రారంభమైన కేఫ్
- ఆదివారం నాడు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి చేతుల మీదగా కేఫ్ ప్రారంభం
- యువత ఆధునిక వసతులతో ఉపాధి అవకాశాలు సృష్టించడం అభినందనీయం అనిఎమ్మెల్యే అభిప్రాయం
- ఉపాధి కోసం కృషి చేస్తున్న ప్రతి యువకుడికి తాను తోడ్పాటుగా నిలుస్తానని ఎమ్మెల్యే హామీ
- కార్యక్రమంలో హకీమ్ కిషోర్ దంపతులు, కంచర్ల

ఈ కేదార్‌నాథ్ కేఫ్‌ను ప్రారంభించిన శ్యామ్‌సుందర్ దంపతులు, ఆత్మీయ జర్నలిస్టులు, అభిమానులు.
పాల్గొన్నారు.

## ఉదయాన్నే ఆంజనేయ స్వామివారిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**నిజాయతి, అచ్చంపేట : :**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తమిళనాడు రాష్ట్ర ఎఐసిసి పరిశీలకులు, జిల్లా డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట మండలం దర్శన్‌గడ్డ తండాలో ఆంజనేయస్వామి వారిని దర్శనం చేసుకొని, ఆంజనేయ స్వామి దేవాలయం ఏర్పాటుకై ఐదు లక్షల రూపాయలను గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు, నియోజకవర్గానికి ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను.. గుడి నిర్మాణంతో పాటు ఈ గ్రామం ప్రాంతం అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

తమ వంతు సహాయంగా ?5 లక్షలు ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయవచ్చు మరియు మరిన్ని నిధులు అవసరమైతే కృషి చేస్తామని చెప్పవచ్చు. ప్రభుత్వ సహాయం (అవసరమైతే): దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం తరఫున అందిస్తున్న సహాయం గురించి ప్రస్తావించారు..

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, ఆంజనేయ స్వాములు, తదితరులు పాల్గొన్నారు..

మొదటి పేజీ తరువాయి

## సమానత్వం కోసం పాలసీలు తీసుకొస్తాం: టీవీకే అధినేత

దాదాపు మూడు నెలల పాటు నిలిచిపోయిన తర్వాత ప్రచార కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, చేపట్టబోయే కార్యక్రమాలపై విజయ్ తన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కరూర్‌లో జరిగినటువంటి తొక్కిసలాట వంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యత అని టీవీకే అధినేత విజయ్ స్పష్టం చేసినట్లు తెలిసింది.
2వేల మందికి మాత్రమే పోలీసుల అనుమతి
2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని స్థాపించిన విజయ్ కరూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలోనే తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆ సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. 2వేల మందికి మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. క్యూఆర్ కోడ్ ఉన్నవారికి మాత్రమే ఎంట్రీ ఇచ్చారు. టీవీకే పార్టీ అధికారంలోకి వస్తే ప్రతీ ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్నదే తమ లక్ష్యం అని విజయ్ తెలిపారు. అలాగే ప్రతీ ఇంటికి బైక్ ఉండాలి అని సూచించారు.ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని విజయ్ పేర్కొన్నారు. వరదలు ఎదుర్కొనేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తాం అని టీవీకే అధినేత విజయ్ వెల్లడించారు.

ప్రజలను విడదీసేలా డీఎంకే పార్టీ రాజకీయం
డీఎంకే పార్టీ ప్రజలను విడదీసేలా రాజకీయాలు చేస్తోందని టీవీకే అధినేత, సినీ నటుడు విజయ్ సంచలన ఆరోపణలు చేశారు. డీఎంకేది దోపిడీ భావజాలమని విజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ వారసత్వ రాజకీయాలకు...ర్యాడికల్స్‌కు నిలయమని కానీ టీవీకే పార్టీ పాలసీలను సమానత్వం కోసం తీసుకువస్తున్నామని అన్నారు. అంతేకాకుండా బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విజయ్ మండిపడ్డారు. ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా లేదని... ప్రజలకు నష్టం కలిగించే అవకాశం ఉందని ఆరోపించారు. తమిళనాడులోని అధికార డీఎంకేతోపాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజా ప్రయోజనాలను పట్టించుకోవడం లేదని టీవీకే అధినేత విజయ్ ఆరోపించారు.

మొదటి పేజీ తరువాయి

## పాలమూరు ముఠా భారీ మోసం..


సంపాదించాలనే దురాశతో 2024 చివర్లో సొంత ఊళ్లకు తిరిగొచ్చారు.
ఇక్కడికి వచ్చాక 'ధన', 'ఇండియా బుల్స్' పేరుతో నకిలీ ఆన్‌లైన్ లోన్ కాల్ సెంటర్లు ప్రారంభించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టా గ్రామ్‌లలో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇచ్చి అమాయకులను ఆకట్టుకున్నారు. లోన్ కోసం సంప్రదించిన వారి నుంచి ఆధార్, పాన్ కార్డు వివరాలు తీసుకుని, వారికి నకిలీ లోన్ మంజూరు పత్రం పంపేవారు. ఆ తర్వాత ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ, ఇన్సూరెన్స్, తొలి ఈఎంఐ అంటూ విడతలవారీగా డబ్బులు వసూలు చేసి, ఆపై వారి ఫోన్ నంబర్లను బ్లాక్ చేసేవారు.
ఈ నెల 19న మహబూబ్‌నగర్‌కు చెందిన హన్మంతు అనే వ్యక్తి నుంచి రూ.76,655 కాజేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు, సైబర్ క్రైమ్ విభాగం సిబ్బంది ఫోన్ లొకేషన్ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద లభించిన సిమ్ కార్డులు, బ్యాంకు ఖాతాల వివరాలు చూసి పోలీసులు నివ్వెరపోయారు. నిందితుల నుంచి రూ.1.50 లక్షల నగదు, ఒక ఆటో, బైక్, ల్యాప్‌టాప్, పలు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించి, కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా విచారిస్తామని ఎస్పీ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# రెండు తెలుగు రాష్ట్రాలకు రేయిన్ అలర్ట్

## బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది.దక్షిణ అండమాన్ పరిసర ప్రాంతాల్లో ఈ అల్పపీడనం కేంద్రీకృతమైంది.పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఈ అల్పపీడనం బలపడుతంది.సోమవారం నాటికి అల్పపీడనం వాయుగుండంగా మారనుంది. మరింత బలపడి తుఫాన్‌గా మారనున్న వాయుగుండం. తుఫాన్‌గా మారిన తర్వాత దానిపేరు సెన్‌యార్‌గా

తెలుగు రాష్ట్రాలకు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు రెయిన్ అలర్ట్ ఇచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రాబోయే రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది అని తెలిపింది. మలక్కా స్ట్రైట్ మధ్య ప్రాంతంలో కొనసాగిన ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభావంతో ఆదివారం ఉదయం దక్షిణ అండమాన్ సముద్రం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడింది.ఈ అల్పపీడనం రాబోయే 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ మరింత బలపడే అవకాశం ఉంది అని తెలిపింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత విపరీతంగా ఉంది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ప్రజలు చలితో వణికిపోతున్నారు.దీంతో ఇంట్లో నుంచి రావాలంటే భయపడిపోతున్న పరిస్థితి. ఇలాంటి తరుణంలో రెయిన్ అలర్ట్ మరింత ఆందోళన కలిగిస్తోంది.



దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం
తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర వాతావరణ పరిస్థితి నెలకొంది. ఓ వైపు చలి.. మరోవైపు అల్పపీడనంతో వర్షాలతో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది. మలక్కా జలసంధి %-% దానికి ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది నవంబర్ 24, 2025న పశ్చిమ-ఉత్తర పశ్చిమ దిశగా కదిలి ఆగ్నేయ బంగాళాఖాతం %-% దానికి ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఇది పశ్చిమ-ఉత్తర పశ్చిమ దిశగా మరింత కదులుతూ...తదుపరి 48 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనావేసింది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది.
ఏపీలో మోస్తరు వర్షాలు
ఏపీలోని ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.
తెలంగాణలో సోమవారం వర్షం
తెలంగాణలో కూడా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.సోమవారం రాష్ట్రంలోని కొన్ని దక్షిణ జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ విభిన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
తెలుగు రాష్ట్రాలలో క్రింది స్థాయి గాలులు ప్రధానంగా తూర్పు దిశ నుంచి వీస్తున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. కనిష్ట ఉష్ణోగ్రతల విషయానికి వస్తే రాబోయే రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలోనే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. అయితే ఉత్తర భారతదేశం నుండి వీస్తున్న శీతల గాలుల కారణంగా చలి తీవ్రత కొంతవరకు కొనసాగుతుందని....ప్రజలు వింత వాతావరణాన్ని అనుభవించే అవకాశం ఉంది. ఈ వాతావరణ మార్పుల దృష్ట్యా, ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

TGTEL/25/A3750
నిజమే నిజాయితీ
https://nijamenijayithi.com
తెలుగు దిన పత్రిక
సోమవారం, 24 నవంబర్ 2025

# మహిళా శక్తి పథకంలో

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన

# ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి





**నిజాయితీ, నాగర్‌కర్నూల్ :**
నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తిమ్మాజిపేట, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ , తెల్కపల్లి మండల కేంద్రాల్లోని మండలం పరిషత్ కార్యాలయాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన " మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి ధ్యేయంగా ఇందిరా మహిళా శక్తి పథకం" కింద తెలంగాణ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాల్లో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ మాట్లాడుతూ..

తెలంగాణలోని కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

నవంబర్ 19న (ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభం చేశారన్నారు.

నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 లోపు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తూ,మార్చి 1, 2026 నుంచి మార్చి 8న (అంతర్జాతీయ మహిళా దినోత్సవం) నాటికి పట్టణ ప్రాంతాల్లో పంపిణీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆధేశించారని తెలిపారు.

ఈ చీరలను రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హనుమకొండ జిల్లాల్లోని చేనేత కార్మికుల సంఘాలు 'ఇందిరా మహిళా శక్తి' చొరవతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శ్రద్ధతో తయారు చేయిస్తున్నారని, స్థానిక చేనేత పరిశ్రమకు ఉపాధి కల్పిస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. ముందుగా మహిళా సంఘాల సభ్యులకు ప్రాధాన్యత ఇస్తున్నారని, వెంటనే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు (రేషన్ కార్డుతో సంబంధం లేకుండా) ఆధార్ కార్డు ప్రామాణికంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం.. రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం అందించడం.. జీరో వడ్డీ రుణాలు పంపిణీ చేయడం.. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకలు, సోలార్ పవర్ ప్లాంట్స్ కేటాయించడం.. ఇందిరా మహిళా శక్తి మండల సమైక్య' పేరుతో మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించడం.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకంలో లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఆడబిడ్డల పేరుతో ఉచితంగా ఇవ్వడం.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో స్వయం ఉపాధితో పాటు వ్యాపార రంగంలో మహిళలకు సహకారం అందించడం జరుగుతుందన్నారు..

ఈనాటి కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్స్, మండల్ ప్రెసిడెంట్, నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అచ్చంపేట మైనర్ బాలికపై అఘాయిత్యం



**నిజాయతి, అచ్చంపేట :**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం కేసులో పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇక్కడ ఉన్నాయి:
కేసు వివరాలు: అచ్చంపేట పట్టణానికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలికపై 28 ఏళ్ల యువకుడు అఘాయిత్యానికి పాల్పడినట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.
పోలీసుల చర్య: బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసును కూడా నమోదు చేసినట్లు అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ తెలిపారు.
తాజా పరిస్థితి: పోలీసులు ఈ కేసులో విచారణ చేపట్టారు.

# ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు వగ్గు సుదర్శన్ పదవీ విరమణ



**నిజాయతి, చ్చంపేట :**
అచ్చంపేట నేషనల్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు వగ్గు సుదర్శన్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా మరియు రాష్ట్ర నాయకులు వగ్గు సుదర్శన్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు, శ్రీ దేవరపాక ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సుధపాక వెంకటయ్య, జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఎంఈఎఫ్ అచ్చంపేట డివిజన్ అధ్యక్షులు లాలయ్య, ప్రధాన కార్యదర్శి తాంద్ర తిరుపతయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుద్దటి రాజశేఖర్, వార్డెన్ కృష్ణయ్య, తాంద్ర భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పదవీ విరమణ పొందుతున& వగ్గు సుదర్శన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవీ విరమణ అనంతరం వగ్గు సుదర్శన్ పూర్తి ఆరోగ్యంతో దైనందిన జీవనం గడపాలని కోరుకున్నారు. సమాజంలో అరచేతిలో స్వర్గం చూపించే పథకాలు తీసుకుని అనేక మంది తమను బుట్టలో వేసోవాలని అనేక రకాలుగా ప్రయత్నిస్తారని, ఏలాంటి అత్యాసలకు పోకుండా ఉన్న దాంట్లో సంతృప్తిగా జీవించడం అలవాటు చేసుకుని హాయిగా గడపాలని సూచన ప్రాయమైన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు, దేవరపాక ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సుధపాక వెంకటయ్య, జిల్లా నాయకులు చంద్రశేఖర్ ఎంఈఎఫ్ అచ్చంపేట డివిజన్ అధ్యక్షులు లాలయ్య ప్రధాన కార్యదర్శి తాంద్ర తిరుపతయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గుద్దటి రాజశేఖర్, వార్డెన్ కృష్ణయ్య, తాంద్ర భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సత్య సాయి శతజయంతి ఉత్సవాల్లో

## పాల్గొన్న ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి



**నిజాయితీ, మహబూబ్‌నగర్ :**
మహబూబ్ నగర్ నగరం, వేంకటేశ్వర కాలనీలోని పుట్టపర్తి సాయిబాబా దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన పుట్టపర్తి సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయినాథుని దివ్య నామస్మరణతో మార్మోగిన భజన కార్యక్రమంలో ఆయన కాసేపు భక్తులతో కలిసి లీనమై, సాయిబాబా మహిమను స్మరించారు. భజనలతో పరిసరాలన్నీ ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయి, సాయిబాబా అనుగ్రహం ప్రత్యక్షమైందన్న భావం భక్తుల హృదయాలను ఆవహించింది. అనంతరం ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రేమే నా మతం, సేవే నా ధర్మం" అని బోధించిన సాయిబాబా జీవితం మానవాళికి గొప్ప సందేశం అని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా సమస్త జీవుల పట్ల కారుణ్యం చూపాలన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే సిద్ధాంతంతో సమాజానికి బాబా చేసిన సేవలను ఆయన కొనియాడారు. సాయిబాబా చూపిన సేవా మార్గం ప్రతి ఒక్కరి జీవితాన్ని పవిత్రంగా, ఉజ్వలంగా మలుస్తుందని అన్నారు. సాయిబాబా బోధనలు సమాజానికి శాంతి, సద్భావన, సోదర భావాన్ని, అందిస్తాయని అన్నారు. ఈ శతజయంతి ఉత్సవాలు భక్తుల హృదయాల్లో నూతన ఆధ్యాత్మిక చైతన్యంతో నిండింది అని అన్నారు . అనంతరం సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిరుమల వెంకటేష్ తో పాటుగా నగరవాసులు, సాయి సేవా సమితి సభ్యులు మనోహర్ రెడ్డి, హన్మంతు రెడ్డి, రంగయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి నిధులతో

# హైమాక్స్ ఎల్ఈడి లైట్ల ఏర్పాటు



**నిజాయితీ, గద్వాల్ :**
ఎల్ఈడి హైమాస్ట్ లైట్ ను ప్రారంభించిన తాజా మాజీ కౌన్సిలర్ కబీర్ దాస్ అనిత నరసింహులు ముదిరాజ్ గారు..

ఈరోజు గద్వాల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 23వ వార్డు, తెలుగుపేట లోని రవీంద్ర పాఠశాల నందు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు శ్రీ డా.మల్లు రవి గారి, గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య సహకారంతో ఎంపి నిధులచే ఏర్పాటు చేయబడిన ఎల్ఈడి హైమాస్ట్ లైట్‌ను తెలుగుపేట తాజా మాజీ కౌన్సిలర్ కబీర్ దాస్ అనిత నరసింహులు గారు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



TGTEL/25/A3750
నిజమే
నిజాయితి
https://nijamenijayithi.com
తెలుగు దిన పత్రిక
సోమవారం, 24 నవంబర్ 2025

# కార్మికుల మెడలపై కత్తి పెట్టి కార్పొరేట్లకు కొమ్ము కాసేలా ఉన్న 4 లేబర్ కోడ్లు తెలంగాణ మున్సిపల్ సంఘం - రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి




**నిజాయితి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) మండల కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో అరంఘర్ చౌరస్తాలో ధర్నా అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మని దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ భారతదేశం లోని గత పది సంవత్సరాలుగా ఏఐటీయుసి మరియు ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని 106 సంవత్సరాలుగా భారతదేశంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి.నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు మరణ శాపంగా విధించడాని తీవ్రంగా ఖండిస్తున్నామరు. దేశంలో ఎనిమిది గంటల పని విధానం అమలవుతున్న సందర్భంలోనే ప్రైవేటు రంగంలో 12 నుంచి 14 గంటలు పని ప్రైవేటు రంగాలలో చేయించుకుంటున్న విషయం భారతదేశంలోని అందరికీ తెలిసినదే. కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పని భద్రత లేకుండా గుర్తింపు లేకుండా ఉన్న సందర్భంలో చట్టాలని తొలగించి లేబర్ కోడ్ల ద్వారా దేశంలోని 12 గంటలు పని చేయాలని చెప్పడం దేశ ప్రధానమంత్రి కి సిగ్గుచేటు అని అన్నారు. దేశంలోనీ మహిళలు ఉదయం విధులు నిర్వహించిన సందర్భంలోనే మహిళల పైన అఘాయిత్యాలు జరుగుతున్న ఈ పరిస్థితులలో మూడు పూటలు పనిచేయాలని చెప్పడం మంచి పద్ధతి కాద అన్నారు. కార్మికులకు వారాంతపు సెలవులను రద్దు చేసి నెలకు 30 రోజులు పని చేస్తేనే బోనస్ కు అరవులని చెప్పటం అంటే కార్మికుల సెలవులను కాల రాయడమే అని అన్నారు. ఈ యొక్క కోడ్లు కార్మికుల వ్యతిరేక చర్య అని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశంలోని కార్మికులకు మేలు చేయాలని అనుకుంటే వారి వేతనాలు పెంచి పని భద్రత కల్పించి యూనియన్ పెట్టుకునే హక్కులను కల్పిస్తూ ఈపీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలను కల్పించే పద్ధతిలో ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏ.రాజు, ఈ.సాయిలు, నరేష్, రంజిత్, శ్రీను, సంతోష, శంకరమ్మ, పద్మమ్మ, అనిత, లక్ష్మి, కమలమ్మ, మంగమ్మ, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ అభివృద్ధికి ఆకర్షితులై న బి.ఆర్.ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక...



**నిజాయితి, పెద్దకొత్తపల్లి :** పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామ బి.ఆర్ .ఎస్ పార్టీ నాయకులుమ మాజీ వార్డ్ మెంబర్ మనెమోని శేఖర్ ,ఏడుపుల రంగస్వామి గార్లు ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ సంక్షేమానికి ఆకర్షితులై ఈరోజు పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. మాజీ ఎంపీపీ గారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థ ఎలక్షన్లో ప్రజా ప్రభుత్వం ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి ప్రతి గ్రామంలోని ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడం ద్వారా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలందరూ కొల్లాపూర్ కొదమ సింహం రాష్ట్ర మాత్రులు శ్రీ జూపల్లి గారి నాయకత్వంలో పనిచేస్తూ వారి నాయకత్వాన్ని బలపరిచి కొల్లాపూర్ అభివృద్ధికి బాటలు వేయాలని కొరినారు .ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణవేణిరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం ఇమామ్ గౌడ్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారేడు నారాయణ ,మారోజు నరేంద్ర చారి,పుట్ట చిన్నయ్య, గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షుడు పుట్ట రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఎంత నీరు తాగాలి....?



- కిడ్నీల ఆరోగ్యానికి నీరు అత్యంత కీలకం
- డీహైడ్రేషన్ వల్ల కిడ్నీలపై తీవ్రమైన ఒత్తిడి
- అతిగా నీరు తాగినా ఆరోగ్యానికి ప్రమాదమే
- పురుషులకు 3.7, మహిళలకు 2.7 లీటర్ల ద్రవాలు అవసరం
- శరీర సంకేతాలను గమనిస్తూ నీరు తాగడం ముఖ్యం

మన శరీరంలో కిడ్నీలు చేసే పని చాలా కీలకమైనది. రక్తాన్ని శుద్ధి చేయడం, వ్యర్థాలను బయటకు పంపడంలో ఇవి ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈ ప్రక్రియ సజావుగా సాగాలంటే తగినంత నీరు తాగడం తప్పనిసరి. అయితే నీరు తక్కువైనా, మరీ ఎక్కువైనా కిడ్నీలకు ప్రమాదమేనని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీటిని సమతుల్యంగా తీసుకోవడం ద్వారానే కిడ్నీలను ఆరోగ్యంగా కాపాడుకోగలం.

రోజుకు ఎంత నీరు తాగాలి?

సాధారణంగా ఒక వ్యక్తి రోజుకు ఎన్ని నీళ్లు తాగాలనేదానిపై కచ్చితమైన లెక్క లేదు. అమెరికా నేషనల్ అకాడమీస్ ఆఫ్ సైన్సెస్ ప్రకారం, పురుషులు రోజుకు సగటున 3.7 లీటర్లు, మహిళలు 2.7 లీటర్ల వరకు ద్రవాలు తీసుకోవాలి. ఇందులో మనం తాగే నీటితో పాటు, పండ్ల రసాలు, ఇతర పానీయాలు, ఆహారం ద్వారా లభించే ద్రవాలు కూడా కలిసి ఉంటాయి. అయితే, వయసు, వాతావరణం, చేసే వ్యాయామం, ఆరోగ్య పరిస్థితిని బట్టి ఈ మోతాదు మారుతుంది. వేసవిలో, గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఎక్కువ నీరు తాగాల్సి ఉంటుంది.

డీహైడ్రేషన్, ఓవర్ హైడ్రేషన్ ప్రమాదాలు

శరీరానికి అవసరమైన నీరు అందకపోతే డీహైడ్రేషన్ బారిన పడతాం. దీనివల్ల మూత్రం తక్కువగా రావడం, నోరు ఆరిపోవడం, తలనొప్పి, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీర్ఘకాలిక డీహైడ్రేషన్ కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి, కిడ్నీల పనితీరు మందగించడానికి కారణమవుతుంది. మూత్రం రంగు ముదురు పసుపు రంగులో ఉంటే డీహైడ్రేషన్‌కు సంకేతంగా భావించాలి.

అదే సమయంలో, నీళ్లు ఎంత తాగితే అంత మంచిది అనుకోవడం కూడా పొరపాటే. అతి తక్కువ సమయంలో ఎక్కువ నీరు తాగడం వల్ల 'ఓవర్ హైడ్రేషన్' లేదా 'హైపోనాట్రీమియా' అనే సమస్య తలెత్తవచ్చు. ఇది రక్తంలో సోడియం స్థాయిలను తగ్గించి, కిడ్నీలు, మెదడుపై తీవ్ర ఒత్తిడి పెంచుతుంది.

కిడ్నీలను కాపాడుకోవడానికి చిట్కాలు

కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కొన్ని సూచనలు పాటించడం మేలు. నీటిశాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, కీరదోస వంటి పండ్లు, కూరగాయలు తినాలి. చక్కెర, కెఫిన్ ఉన్న పానీయాలకు దూరంగా ఉండాలి. మధుమేహం, గుండె జబ్బులు ఉన్నవారు నీటిని ఎంత మోతాదులో తీసుకోవాలో వైద్యులను సంప్రదించాలి. మొత్తం మీద, శరీరం చెప్పే సంకేతాలను గమనిస్తూ, దాహానికి అనుగుణంగా నీరు తాగడం ద్వారా కిడ్నీలను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చు.

# వృద్ధురాలితో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ

**లక్ష్మి దేవమ్మతో కొబ్బరికాయ కొట్టించి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేయించిన మంత్రి**

**వితంతువుతో పూజ చేయించవద్దని సూచించిన స్థానికులు - సర్ది చెప్పిన మంత్రి జూపల్లి**

**కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లిలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన**



**నిజాయితి, కొల్లాపూర్ :** కొల్లాపూర్ మండలం మాచినేని పల్లిలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటికి భూమిపూజ చేసేందుకు మంత్రి వెళ్లారు. భర్తను కోల్పోయిన లక్ష్మిదేవమ్మ కుమారుడు రాముడి పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. అయితే ఆయన భార్య గర్భిణి కావడంతో పూజ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. అయితే లక్ష్మిదేవమ్మను భూమిపూజ చేయాలని మంత్రి జూపల్లి కోరారు. అక్కడ ఉన్న స్థానికులు ఆమె వితంతువు అని మంత్రికి చెప్పారు. దీంతో మంత్రి కలగజేసుకుని ఇలాంటి సాంఘీక దురాచారాలను కొనసాగించడం మంచిది కాదని హితవు పలికారు. అనంతరం లక్ష్మిదేవమ్మతో భూమిపూజ చేయించి, ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వితంతువులను శుభ కార్యక్రమాల్లో దూరం పెట్టడం సాంఘీక దురాచారమని అన్నారు. భర్తను కోల్పోయి మానసిక వేదనకు గురవుతున్న స్త్రీలను శుభకార్యాలకు దూరంగా పెట్టడం, నోములు వ్రతాలకు బహిష్కరించడం అమానవీయం.

వితంతువు పై వివక్ష అనేది ఒక తీవ్రమైన సమస్య. వితంతువులను అపశకునంగా భావించడం, నిందించడం మానుకోవాలి.

ఇంకా వాటిని కొనసాగించడం మహిళల పట్ల వివక్షత చూపడమే. ఈ దురాచారాలే స్త్రీల ఆర్థిక, మానసిక పెరుగుదలకు అడ్డంకిగా మారాయి. పురోగమిస్తున్న సమాజంలో ఇలాంటి వివక్ష సరికాదు. ఈ సాంఘీక దురాచారం మన సంస్కృతికి మచ్చ.. ఇలాంటి కళంకాలను ఎంత త్వరగా తొలగిస్తే అంత మంచిదని సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. సమాజాన్ని చైతన్య పర్చడానికి మనమంతా నడుం బిగించాలి. వితంతువులను పూజ, ఇత్యాది శుభ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం మనం సమర్థించాలి. అమానవీయ ఆచారాలను రూపుమాపాలి. భర్తను కోల్పోయిన స్త్రీకి సమాజం నుంచి కనీస మద్దతు లభించకపోగా అనుమానాలు అవాంతరాలు ఎదురవుతున్నాయి. వితంతు సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. వితంతువులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని అవగాహన కల్పిస్తూ వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉంది. వితంతు రక్షణ, భద్రత కోసం అనేక చట్టాలు రూపొందించిన సామాజిక రుగ్మతల కారణంగా చాలా సందర్భాల్లో అవి నిస్తేజమవుతున్నాయి. చట్టాల రూప కల్పన ప్రత్యేక పథకాల అమలుతో పాటు వివక్ష, సాంఘిక దురాచారాలు, మూఢ నమ్మకాల వంటివి దూరం చేసేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. అప్పుడే వితంతువుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని దిశా నిర్దేశం చేశారు.

అలాగే....వారి కుటుంబం ఆర్థికంగా బలహీన పరిస్థితిలో ఉండడం వల్ల, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం బేస్మెంట్ నిర్మాణానికి ముందుగా స్వంతంగా నిధులు సమకూర్చుకునే స్థోమత లేకపోవడంతో, మహిళా సంఘాల ద్వారా రూ.1,00,000/- రుణం మంజూరు చేయాలని సెర్ప్ అధికారులను ఆదేశించారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com